# Placement Week - Campus Interviews

ప్లేస్‌మెంట్ వీక్ లో భాగంగా కుప్పం ద్రవిడ విశ్వవిద్యాలయంలోని ప్లేస్‌మెంట్ సెల్ విభాగంలో రసాయన శాస్త్ర విభాగపు విద్యార్థులకు ఉద్యోగ అవకాశాల కోసం ఆప్టిమస్ మరియు అప్‌టెక్స్ అనే సంస్థ వారు వ్రాత మరియు మౌఖిక పరీక్షలు నిర్వహించారు. ఇందులో కంపెనీ ప్రతినిధులుయైన D. సురేష్, (డిప్యూటి మేనేజర్), P. భాను ప్రకాష్ అ. ఎక్సిక్యూటివ్ హెచ్.ఆర్ మేనజర్, మరియు P. శేఖర్ జనరల్ మేనేజర్ R&D పేటెంట్ విభాగము పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ సెల్ కో-ఆర్డినేటర్ డా॥ M.C కేశవమూర్తి మరియు డా॥ T. శోభా రాణి విభాగపుధిపతి మరియు విభాగపు అధ్యాపకులు నిర్వహించారు.

మౌఖిక పరీక్షల ఆధారంగా మొత్తం విద్యార్థులలో 20 మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయి. 2018-19 M.Sc. రసాయనశాస్త్రపు విద్యార్థుల అందరికీ అంటే 100% (వంద శాతం) ఉద్యోగ అవకాశాలు రావడం వలన విభాగపుధిపతి డా॥ T. శోభారాణి మరియు అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేస్తూ తరువాత రాబోయే సం॥లో కూడా ఇదేవిధంగా ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా కృషి చేస్తామనున్నారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి, కులసచివులు మరియు అధికారులు రసాయన శాస్త్ర విభాగాన్ని, విద్యార్థులను అభినందిస్తూ, రాబోయే సం॥లోని విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రసాయన శాస్త్ర విభాగపు రెండవ సం॥ విద్యార్థులు ~~విశ్వవిద్యాలయ అధికారులకు~~ ~~[illegible]~~ ఉద్యోగ అవకాశాలు కల్పించినందుకు, విశ్వవిద్యాలయ అధికారులకు, కంపెనీ ప్రతినిధులకు మరి ముఖ్యంగా ప్లేస్‌మెంట్ సెల్ విభాగపు కోఆర్డినేటర్ డా॥ కేశవమూర్తి మరియు విభాగపు అధికారి మరియు అధిపతి అయినా డా॥ T. శోభా రాణి గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియ చేసారు. ఇంచుమించుగా డా॥ T. శోభారాణికి ఈ కార్యక్రమం విజయవంతం అయినందుకు చాలా సంతోషాన్ని వ్యక్తపరిచారు.





